بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 19.04.2019 (Telugu)**

# ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 19.04.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరుని పేరు హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్. వీరు మక్కా ఖురైషీల వంశము బనూ జమహ్‌కు చెందినవారు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ప్రకటన చేసిన అనంతరం ఆరంభ కాలము గురించి ప్రస్తావించుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వము తర్వాతి కాలంలో తల్హా, జుబైర్, ఉమర్, హంజ, ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ వారిని విశ్వసించిరి. వారిలోని ప్రతి ఒక్కరు వారిని అమితంగా అభిమానించేవారు. వారి చెమటకు బదులు తమ కర్తము ధార పోయుటకు వీరు సిద్ధముగా యుండిరి. 13 సంIIల వరకు ఇబ్బందులు, కష్టములు, బాధలు ఎదురైనవి, వాటిని వారు భరించినారనే విషయములో సందేహం లేదు కాని మక్కా నివాసులలో వివేకులు, బుద్ధిమంతులు, గొప్ప స్థాయి గల వారు, నిష్ఠాపరులు, పవిత్రులు నన్ను విశ్వసించినారు, ఇప్పుడు ముస్లిములు ఒక శక్తిగా ఎదిగానారని వారికి సంతృప్తి కూడ కలిగెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను నవూజుబిల్లాహ్ ఎవరైనా పిచ్చివాడని అన్నచో అతని స్నేహితుడే అతడు పిచ్చివాడైనచో ఫలానా బుద్ధిమంతుడు, వివేకుడు అతణ్ణి ఎందుకు నమ్మినాడని వెంటనే అడిగేవాడు. ఇది ఎటువంటి సమాధానమనగా ఇందుకు ఎదురు మాట్లాడే శక్తి ఎవరికి లేకుండెను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా పాశ్చాత్య రచయితలు చాలా మాట్లాడుతారు. కాని అబూబకర్ ప్రస్తావన రాగానే వారు నిస్వార్థ మనస్కులు అని అంటారు. అబూబకర్ నమ్మిన వ్యక్తి అసత్యుడెలా అగునని అందురు. అబూబకర్ విశ్వసించిన వ్యక్తి నిశ్చయముగా చాలా గొప్ప వ్యక్తి అయి వుండవచ్చును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గురించి హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఆరంభములోనే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు విశ్వసించిరి. వారి తర్వాత విద్యావంతుల ఒక సమూహము వారిని అనుసరించెను. ఇతరులచే ప్రశంసలు పొందు వ్యక్తులను అల్లాహ్ తఆలా వారికి కూడ ప్రసాదించెను.

మక్కా అవిశ్వాసుల అత్యాశలు, ఈర్ష్యను ప్రస్తావించుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. అల్లాహ్ తఆలా సమకూర్చిన సంఘటనల వలన అవిశ్వాసుల హృదయములు అనుక్షణం మండిపోతుండెను. ప్రఖ్యాతి గాంచిన ప్రతి వంశములో నుండి కొందరు వ్యక్తులు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలుగా మారిరి. ఇటువంటి ఒక గొప్ప వంశమునకు చెందిన వ్యక్తులే హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్. వేలాది మంది ఇస్లాంనకు శత్రువులుగా యుండిరి. కాని వారి కుటుంబీకులు స్వయముగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదములలో లొంగిపోయిరి. అటువంటి వారు రణ రంగములో తమ తండ్రులకు, బంధువులకు విరుద్ధంగా ఖడ్గములు లేవనెత్తిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇబ్నె ఇస్‌హాఖ్ దృష్టిలో 13 మంది తర్వాత హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇస్లాంను స్వీకరించిరి. వారు వారి కుమారులు సాయిబ్ ముస్లిముల ఒక బృందముతో ఎబిసీనియా వైపు మొదటి ప్రస్థానము చేసిరి. ఎబిసీనియాలోనే వుండగా ఖురైషీలు విశ్వసించారని వారికి వార్త అందెను. అప్పుడు వారు తిరిగి మక్కాకు చేరుకుంటిరి. కాని మక్కా చేరుకున్న తర్వాత ఈ వార్త అసత్యమని వారికి తెలిసెను. కావున కొందరు తిరిగి వెళ్లిపోగా మరి కొందరు రక్షణ ఒప్పందముచే మక్కాలో ప్రవేశించిరి. హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ రజియల్లాహు తఆలా అన్‌హు వలీద్ బిన్ ముఘీరహ్ రక్షణలో వచ్చిరి. మక్కాకు చేరుకున్న తర్వాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని తీవ్ర హింసకు గురి

చేయుచున్నారని వారికి తెలిసెను. ఇందువలన మీరు మీ రక్షణ తిరిగి తీసుకోగలరు, అల్లాహ్ తఆలా రక్షణ నాకు సరిపోవునని వారు వలీద్‌తో అనిరి. ఓ నా అన్న కుమారుడా! నీకు నా రక్షణ వలన ఏదేని బాధ కలిగినదా లేక ఎవరైనా అవమానించినారా? అని వలీద్ ప్రశ్నించెను. హ్రజత్ ఉస్మాన్ ఇట్లనిరి. అలా కాదు. అల్లాహ్ తఆలా రక్షణ నాకు సరిపోవును. అటులైనచో నా రక్షణను తిరిగి ఇచ్చివేసినట్లు ఖానా కాబాలో ప్రకటించుము. హ్రజత్ ఉస్మాన్ ఖానా కాబాకు చేరుకొని అందరి ఎదుట రక్షణ తిరిగి ఇచ్చివేసినట్లు ప్రకటించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ఎబిసీనియా ప్రస్థానము గురించి క్లుప్తంగా వివరించెదను. హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ముస్లిముల బాధలు తీవ్ర స్థాయికి చేరినప్పుడు, ఖురైషీలు హింసించుటలో హద్దులు దాటినప్పుడు ముస్లిములు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేయాలని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎబిసీనియా చక్రవర్తి ఎంతో నీతి నిజాయితి పరుడని కూడ వారు తెలిపిరి. ప్రవక్తృత్వ 5వ సంIIలోని రజబ్ నెలలో పదకొండు మంది పురుషులు నలుగురు స్త్రీలు ఎబిసీనియా వైపు బయలు దేరిరి. ఇచట ఒక విచిత్రమైన విషయమేమనగా ఆరంభములో ప్రస్థానము చేసిన వలసదారులలో శక్తివంతమైన ఖురైష్ తెగలకు చెందినవారుండిరి. తద్వారా రెండు విషయములు స్పష్టమగును. ఒకటి శక్తివంతమైన తెగలు కూడ ఖురైషీల హింసలను ఎదుర్కొంటుండెను. రెండవది బలహీనులు అనగా బానిసలు మొదలగు వారు అప్పుడు ఎంత నిస్సహాయులు, అచేతనంగా యుండిరనగా వారికి ప్రస్థానము చేయు యోగ్యత కూడ లేకుండెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంఘటనను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తమ పద్ధతిలో ఇట్లు తెలిపిరి. మక్కా నుండి వీరు బయలు దేరుట చాలా దుఃఖకరమైన సంఘటన. వారి మనసులు ఎంతో బాధకు గురయ్యెను. వారిని చూచినవారు కూడ వారి బాధను తట్టుకోలేక పోయిరి. ఈ బృందము బయలు దేరేటప్పుడు అప్పటికి అవిశ్వాసునిగా, ఇస్లాం బద్ధ శత్రువుగా హ్రజత్ ఉమర్ అనుకోకుండా ఆ బృందములోని కొందరి వ్యక్తులకు తారసపడిరి. వారిలో ఉమ్మె అబ్దుల్లాహ్ నామము గల ఒక స్త్రీ అనుచరురాలు కూడ యుండిరి. సర్దిన వస్తువులు, సిద్ధముగా యున్న వాహనాలను చూచి వీరు మక్కాను వీడి వెళ్లిపోవుచున్నారని వారికి అర్థమైనది. ఓ ఉమ్మె అబ్దుల్లాహ్! ఇది వలసకు సన్నద్ధమైన సామాగ్రిగా కనిపించుచున్నదని వారనిరి. ఉమ్మె అబ్దుల్లాహ్ ఇట్లనిరి. అవును! అల్లాహ్ ప్రమాణముగా! మేము మరో దేశమునకు వెళ్లిపోవుచున్నాము. ఎందుకనగా మీరు మమ్ములను చాలా బాధ పెట్టారు, మాపై ఘోర హింసలకు పాల్పడ్డారు. అల్లాహ్ తఆలా మా కొరకు ఏదేని సౌకర్యము లేదా వెసులుబాటు ఏర్పాటు చేయనంత వరకు మేము మా స్వదేశానికి తిరిగి రాము. ఉమ్మె అబ్దుల్లాహ్ ఇంకా ఇట్లనిరి. సరే, అల్లాహ్ మీకు తోడుగా యుండుగాక! అని ఉమర్ బదులిచ్చిరి. అలా చెప్పి వెంటనే తన ముఖము త్రిప్పుకొని వెళ్లిపోయిరి. ఈ సంఘటన వలన వారి మనసు తీవ్రంగా గాయపడ్డట్లు నేను గమనించితిని. మక్కా వారికి ఈ విషయము తెలిసినప్పుడు ఒక బృందమును ఎబిసీనియా పంపి, అక్కడ ముస్లిములకు వ్యతిరేకంగా రెచ్చగొట్టి ముస్లిములను మక్కా వారికి అప్పగించాలని ఒత్తిడి పెంచాలని భావించిరి. ఈ బృందము ఎబిసీనియాకు చేరుకొని చక్రవర్తిని, మంత్రులను బాగా రెచ్చగొట్టిరి. కాని అల్లాహ్ తఆలా ఎబిసీనియా చక్రవర్తికి నిలకడ ప్రసాదించెను. మక్కా వాసులు పట్టుబట్టినా, మంత్రులు మొరపెట్టుకున్నా ముస్లిములను అవిశ్వాసులకు అప్పగించుటకు అతడు ఒప్పుకోలేదు. ఈ బృందము విఫలమై మక్కాకు చేరుకున్నప్పుడు ముస్లిములను తిరిగి రప్పించుటకు మక్కా వాసులు మరో ఎత్తుగడ వేసిరి. అదేమనగా మక్కా వారందరు ఇస్లాంలో చేరినారనే వార్తను ఎబిసీనియా వైపు పర్యటించే బృందములలో వ్యాపింపజేసిరి. ఈ వార్త ఎబిసీనియాకు చేరినప్పుడు అధిక ముస్లిములు ఆనందముతో మక్కాకు పయనమైరి. ఇక్కడికి చేరుకున్న తర్వాత ఈ వార్త కేవలం అసత్యమని, దురుద్దేశముతో దీనిని వ్యాపింపజేశారని అవగతమైనది. కావున కొందరు తిరిగి ఎబిసీనియా వెళ్లిపోగా మరికొందరు మక్కాలోనే యుండిపోయిరి. ఇలా యుండిపోయిన వారిలో ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ కూడ ఒకరు. వీరు మక్కా కు చెందిన ఒక పెద్ద ధనవంతుని కుమారులు. ఈ సారి వారి తండ్రికి మిత్రుడైన వలీద్ బిన్ ముఘీరహ్ ఆశ్రయము కల్పించెను. కావున వారు శాంతియుతంగా మక్కాలో నివసించసాగిరి. కాని ఈ కాలములో ఇతర ముస్లిములు ఇబ్బందులకు గురగుతున్నట్లు, వారిని తీవ్రంగా హింసకు గురి చేస్తున్నట్లు వారు గమనించిరి. వారొక స్వాభిమానము గల యువకులైనందున వలీద్ వద్దకు వెళ్లి మీరు మీ ఆశ్రయము తిరిగి తీసుకోగలరని అనిరి. ఎందుకనగా ఇతర ముస్లిములు ఇబ్బందులకు గురగుతుంటే నేను సుఖఃగా యుండుట నాకిష్టం లేదు. కనుక ఉస్మాన్ ఇక మీదట నా ఆశ్రయములో లేడని వలీద్

ప్రకటించెను.

ఒక రోజు అరబ్ సుప్రసిద్ధ కవి లబీద్ మక్కా నాయకుల ఎదుట కూర్చొని తన పద్యములను వినిపించు చుండెను. అతడొక వరుస ఇట్లు చదివెను. وكل نعيم لا محالة زائل అనగా ప్రతి వరము తుదకు అంతమగును. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇట్లు స్పందించెను. ఇది సరి కాదు. ఎందుకనగా స్వర్గపు వరములు ఎన్నటికి అంతము కావు. లబీద్ చాలా గొప్ప వ్యక్తి అయినందున ఈ సమాధానము విని అతడు ఉప్పొంగిపోయి ఇట్లనెను. ఓ ఖురైష్ ప్రజలారా! మీ అతిథిని ఇంతకు ముందు ఇలా అవమానపరచేవారు కాదు. ఈ క్రొత్త ఆచారము ఎప్పటి నుండి మొదలైనది. ఒక వ్యక్తి బదులిచ్చుచు ఇతడొక బుద్ధిహీనుడు, ఇతని మాటలను పట్టించుకోకు అని వేడుకొనెను. ఇందులో అవివేకమైన విషయమేమున్నది, నేను చెప్పిన విషయము నిజమే అని ఉస్మాన్ మొండికేసిరి. అప్పుడు ఆ వ్యక్తి నిలబడి వారి ముఖముపై గట్టిగా పిడికిలతో కొట్టెను. తద్వారా వారి ఒక కన్ను గుడ్డు బయటికి వచ్చెను. వలీద్ అప్పుడు ఆ సమావేశములో ఉపస్థితుడైయుండెను. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ తండ్రికి అతనికి దగ్గరి స్నేహితము యున్నందున మృతి చెందిన తన మిత్రుని కుమారుని ఈ దుస్థితి చూడలేక పోయెను. కాని మక్కా సాంప్రదాయము ప్రకారము అతడు ఉస్మాన్‌కు ఆశ్రయము కూడ ఇవ్వలేదు. వారికి సహకరించలేదు. అందుకే అతడు ఏమి చేయలేక పోయెను. అతి దుఃఖముతో ఉస్మాన్‌ను ఉద్దేశించి ఇట్లనెను. ఓ నా సోదరుని కుమారుడా! నీవు ఒక ధృఢమైన రక్షణలో యున్నందున నీ ఈ కన్ను గాయపడేది కాదు. కాని నీవు స్వయంగా నా ఆశ్రయమును వీడి ఈ దుర్దినము చూచితివి. ఉస్మాన్ వలీద్‌కు ఇట్లు సమాధానమిచ్చిరి. నాతో జరిగిన దానిని నేను కోరుకుంటిని. పగిలిపోయిన నా కనున్నపై మీరు రోధించుచున్నారు, మంచిగా యున్న నా రెండవ కన్ను కూడ ఈ బాధలను ఆశించుచున్నది. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఆదర్శము. వారు బాధలను భరించుచున్నప్పుడు నేనెందెకు భరించకూడదు. నాకు అల్లాహ్ సహాయము సరిపోవును.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ పవిత్ర ఖుర్‌ఆన్ విన్నందున, ఇస్లాం బోధన తెలిసినందున, పవిత్ర ఖుర్‌ఆన్ పఠించినందున కవుల పద్యములలో వాస్తవము లేదని వారికి తెలిసినది. స్వయంగా లబీద్ కూడ ఇస్లాంలో చేరిన తర్వాత ఇదే పద్ధతిని అవలంభించెను. ప్రఖ్యాత కవుల క్రొత్త పద్యములు నాకు పంపాలని ఒకప్పుడు హ్రజత్ ఉమర్ రజి గవర్నరుకు సమాచారమివ్వగా లబీద్‌ను కూడ కోరబడెను. అతడు పవిత్ర ఖుర్‌ఆన్‌లోని కొన్ని సూక్తులను వ్రాసి పంపెను.

హ్రజత్ ఉస్మాన్‌తో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు యున్న ప్రేమ ఒక సంఘటనతో తెలియును. కథనములో ఇట్లు గలదు. వారు మృతి చెందినప్పుడు రసూలె కరీం వారిని ముద్దాడిరి. అప్పుడు వారి సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు ప్రవహించుచుండెను. రాకమురాలు ఇబ్రాహీమ్ మరణించినప్పుడు వారు వారి భౌతికకాయము వద్ద ఈ పద్యము చదివిరి. الحق بسلفنا الصالح عثمان ابن مظعون అనగా మా ప్రియమైన సత్పురుషుడు ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ సత్సంగములో చేరుము.

హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ మదీనా ప్రస్థానపు సంఘటన ఇట్లు గలదు. ముహమ్మద్ బిన్ ఉమర్ వాఖిది ఇట్లు తెలిపిరి. తమ కుటుంబ పరుషులు, స్త్రీలు అందరు కలిసి ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిన వారిలో మజ్‌వూన్ కుటుంబీకులందరు యుండిరి. వారికి చెందిన వారెవరు మక్కాలో మిగలలేదు. హ్రజత్ ఉమ్మె అలా ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వలసదారులు మదీనాకు చేరుకున్నప్పుడు మా గృహములో నివాసముండాలని అన్సార్ ఆశించుచుండిరి. చిట్టి వేయగా హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ మా భాగములో వచ్చిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్-హ్రజత్ అబూ హౌమ్ బిన్ తైహాన్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. హ్రజత్ ఉస్మాన్ బదర్ యుద్ధములో కూడ పాల్గొనిరి. వారు అందరికంటే ఎక్కువ ఉత్సాహముతో ప్రార్థనలు సలుపే వారు. పగలు ఉపవాసముంటూ రాత్రి ప్రార్థన సలుపేవారు. తుచ్ఛ కోరికల నుండి దూరముండేవారు. స్త్రీల నుండి దూరముండుటకు ప్రయత్నించేవారు. వారు ప్రపంచమును వీడి సంసారానికి పని రాకుండా అగుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి కోరిరి. కాని ఇలా చేయకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ విషయము చరిత్ర పుస్తకమైన అసదుల్ ఘాబలో వ్రాసి యున్నది.

మరో కథనములో ఇట్లు గలదు. ఒక రోజు హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ భార్య ఆంహ్రజత్ సల్లల్లాహు

అలైహి వసల్లం సతీమణుల వద్దకు వచ్చిరి. శుభ్రముగా లేవు, మాసిపోయిన దుస్తులు ధరించినావు, కేశములు పిచ్చి పిచ్చిగా యున్నవి. ఇలా ఎందుకు చేస్తున్నావు? అని పవిత్ర సతీమణులు ప్రశ్నించిరి. తమను తాము అలంకరించుకొనుము, మీ భర్త కంటే పెద్ద ధనవంతుడు ఖురైష్‌లో ఎవరు లేరని అనిరి. బదులుగా హ౹జత్ ఉస్మాన్ భార్య ఇట్లనిరి. మా పట్ల వారికి ఆసక్తి లేనే లేదు. మా గురించి అతనిలో భావాలే లేవు. వారు సదా అల్లాహ్ తఆలా ప్రార్థనలో నిమగ్నమై యుంటారు, పగలు ఉపవాసముంటారు, మా వైపు చూడనే చూడరు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తర్వాత పవిత్ర సతీమణులు వారికీ విషయము తెలిపిరి. ఈ విషయము విని ఆంహ౹జత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ౹జత్ ఉస్మాన్‌ను కలిసి ఇట్లనిరి. నీ కొరకు నాలో ఆదర్శము లేదా? మిమ్ములనే పూర్తిగా అనుసరించాలని నేను సదా ప్రయత్నింతునని ఉస్మాన్ వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. నువ్వు పగలంతా ఉపవాసముంటావు, రాత్రి పూట ప్రార్థనలు చేస్తావు. అవును నేను ఇలాగే చేస్తానని వారనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇలా చెయ్యకుము. నీ కనుల హక్కుల నీపై గలదు, నీ శరీర హక్కు నీపై గలదు, నీ భార్యా పిల్లల హక్కు నీపై గలదు. కావున నమాజులు చదువడంతో పాటు నిద్రించుట కూడ అనివార్యమే. రాత్రి పూట అదనపు ప్రార్థనలు చేయుము. కాని నిద్రించుటక కూడ తప్పనిసరి. ఉపవాసముండుము, విడిచి పెట్టుము, అదనపు ఉపవాసములుండదలచినచో వుండుము కాని మధ్యలో విరామం కూడ ఇవ్వవలెను. కొంత కాలము తర్వాత వారి భార్య మరల పవిత్ర సతీమణుల వద్దకు రాగా వారు పెళ్లికూతురు వలె సువాసన పెట్టుకొనియుండిరి. ఈనాడు చాలా మంచిగా అలంకరించుకున్నావు, ఏమిటని వారడిగిరి. ప్రజలకు అందుబాటులో యున్నది నాకు కూడ లభించినదని వారనిరి. అనగా వారి భర్త ఇప్పుడు వారి పట్ల ఆసక్తి చూపుచుండిరి.

హ౹జత్ ఆయిషా రజి ఇట్లనిరి. ఈ విషయము గురించి కథనములో ఇట్లు గలదు. హ౹జత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్‌ను పిలిపించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు నా పద్ధతిని ఇష్టపడవా? వారిట్లనిరి. అలా కాదు ఓ రసూలుల్లాహ్! నేను మిమ్ములను ఆదర్శంగా తీసుకొనుటకు ప్రయత్నింతును. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నిద్రిస్తాను, నమాజ్ కూడ చదువుతాను, ఉపవాసము కూడ యుంటాను, ఒక్కోసారి వుండను, స్త్రీలను కూడ వివాహమాడుతాను, ఓ ఉస్మాన్! అల్లాహ్‌తో భయపడుము. నీపై నీ భార్యకు హక్కు గలదు, నీ అతిథి హక్కు గలదు, స్వయంగా నీ మనసు హక్కు గలదు. కావున ఒక్కోసారి ఉపవాసముండుము, ఒక్కోసారి వీడుము, నమాజ్ కూడ చదువుము, నిద్రించుము కూడ.

హ౹జత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇస్లాం కంటే పూర్వమే మద్యపానమును వీడిరి. ఇస్లాంలో కూడ ప్రపంచ వ్యవహారాలను పూర్తిగా వీడదలచిరి. కాని ఆంహ౹జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాంలో సన్యాసత్వమునకు ఆస్కారము లేనందున ఇందుకు అనుమతి ఇవ్వలేదు.

మదీనాలో మృతి చెందిన వలసదారులలో మొదటి వారు హ౹జత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్. వీరు హి౹జి రెండవ సం॥లో మృతి చెందిరి. కొందరి దృష్టిలో వీరు బదర్ యుద్ధమునకు 22 మాసముల తర్వాత మృతి చెందిరి. జన్నతుల్ బఖీలో సమాధి అయిన మొదటి వ్యక్తి వీరే. వీరి గురించి ఇంకా కొన్ని విషయములు కూడ యున్నవి. వాటిని తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................